| | | | | | |
|---|---|---|---|---|---|
| రాగం | : | తాళం | : | గానం | : |
| రచన | : ద్విభాష్యం శ్రీలక్ష్మీవందనం | | | సంగీతం | : కె. రామాచారి |

# 110. మనసుకు

ప ॥ మనసుకు కనులుంటే ఈ జగమంతా సుందరమే
మానవత్వమే మనకుంటే మనుషులంతా సమానమే ॥ మనసుకు ॥

చ ॥ 1 కొమ్మల చాటున కోయిలమ్మలే బృందగీతాలు పాడేను
జలజలదూకే జలపాతాలే కలిసి నాట్యాలు చేసెను
ఝుంకారాలతో గండు తుమ్మెదలు పూల చెలిమినే కోరేను
ప్రకృతి అంతా ఒకటిగ నిలచి ఐకమత్యమే చాటేను ॥ మనసుకు ॥

చ ॥ 2 పూలనడిగితే చెపుతాయి ఒక కొమ్మకు కలిసుండమని
గాలినడిగితే చెపుతుంది చల్లదనాన్ని పంచమని
జాబిలమ్మ పంచే వెన్నెల జగతికంతా సమానము
ఇన్ని ఒకటిగా కలిసుంటే ఎందుకు మనకీ భేదాలు ॥ మనసుకు ॥